# శీనన్నా మేమంతా మీ వెంటే..

# మూడోసారి కూడా గెలుపు మీదే

**ప్రచారంలో తలసానిని ఆశీర్వదించిన ముస్లిం మత పెద్దలు**

బన్సీలాల్‌పేట్, నవంబర్ 15: శీనన్నా మేమంతా మీ వెంటే, మూడోసారి కూడా మీదే గెలుపు అంటూ ముస్లిం మత పెద్దలు సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ప్రచారంలో ఆశీర్వదించారు. బుధవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బండమైసమ్మ నగర్, మెట్లబావి, మసీదు గల్లీ, ట్రస్ట్ ఆఫీస్, ఏ,బీ,సీ క్లాస్, చాచానెహ్రూనగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి బస్తీలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. అడుగడుగునా ఆయనకు మహిళలు మంగళహారతులిచ్చి, విజయతిలకం దిద్దారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ... తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధితో బన్సీలాల్‌పేట్ రూపురేఖలు మారిపోయాయని, మరింత సేవ చేయడానికి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డివిజన్‌లోని ప్రతి బస్తీలో తాను అభివృద్ధి పనులు చేశానని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని



ముస్లిం బస్తీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికిన మహిళలు

మంత్రి తలసాని అన్నారు. ఈ ప్రచారంలో బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, డివిజన్ కార్యదర్శి రాజేందర్, నాయకులు కే.లక్ష్మిపతి, బాల్‌రాజ్ యాదవ్, ప్రేమ్‌కుమార్, అరుణ్, రమణ, దేశపాకశ్రీను, కమల్‌కుమార్, జ్ఞాని, కేఎమ్.కృష్ణ, రజాక్, ఫహీమ్, జావేద్, అబ్బాస్, రంజిత్, విజయ్‌శంకర్, సీమ, శ్రీలక్ష్మి, విజయ, భాగ్యమ్మ, పురుషోత్తం, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలే...

**ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ - పార్టీలో మైనారిటీ నేతల చేరిక**



ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మైనారిటీ నాయకులు

ముషీరాబాద్, నవంబర్ 15: రాష్ట్రంలో పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రంలో కరెంటు కోతలు తప్పవని ముషీరాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. నగరంలో సరిపడా తాగునీరు, నిరంతరాయంగా కరెంటు సరఫరా, సంక్షేమం, ఘననీయమైన అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు మరోమారు కోరుకుంటున్నారని అన్నారు. బుధవారం రాత్రి ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మైనారిటీ నాయకులు, వ్యాపారులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముఠా గోపాల్ మాట్లాడుతూ... నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంలో తాము చూపిన చొరవ, కృషిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముఠా జయసింహ, టి.సుమసుందర్, నర్సింగ్ ప్రసాద్, ఆకుల అరుణ్, శ్రీధర్‌రెడ్డి, మాధవ్, గోవింద్, అశోక్, హమ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు. కాగా ముషీరాబాద్‌లో ఉన్న క్రైస్తవులంతా బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు మద్దతు తెలుపుతున్నట్లు క్రైస్తవ సంఘాల నాయకులు బుధవారం ప్రకటించారు.

# కురుమల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- బీరప్పగడ్డలో కురుమల ఆత్మీయ సమ్మేళనం

రామంతాపూర్, నవంబర్ 15 : కురుమల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ బీరప్పగడ్డలో బుధవారం కురుమ సంఘం అధ్యక్షుడు గొరిగె ఐలయ్య ఆధ్వర్యంలో కురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , రాగిడి లక్ష్మారెడ్డిని కురుమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.కేసీఆర్ నాయకత్వంలో తాము సంతోషంగా ఉన్నామని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా తమకు అండగా ఉన్నదంటూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ



ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న నేతలు

సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... గొల్ల, కురుమలకు ముఖ్యమంత్రి పెద్ద పీట వేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గొల్ల, కురుమల గూర్చి ఆలోచించిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. కుల వృత్తులకు చేయూతనందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాడని, అలాంటి నాయకునికి అందరు అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిండెంట్ గొరిగె రమేశ్, గోపు సదానంద్, మేకల భాస్కర్ రెడ్డి, ఆలయ అధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, హమాలి శ్రీనివాస్, రఘు, ఐలేశ్, కొండ్ర హనుమంత్, నాయకులు పాల్గొన్నారు.

# మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించుకుందాం

**నేరేడ్‌మెట్‌లో పాస్టర్స్ అసోసియేషన్ ఆశీర్వాద సభ**

నేరేడ్‌మెట్, నవంబర్ 15:మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపి.. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. నేరేడ్‌మెట్ జీకే కాలనీలో బుధవారం పాస్టర్స్ అసోసియేషన్ ఆశీర్వాద సభ ఏర్పాటు చేశారు.ఈ ఆశీర్వాద సభకు మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మేరకు రాజశేఖర్ రెడ్డికి సీఎస్ఐ రోమన్ క్యాథలిక్స్, ఇండిపెండెంట్ చర్చ్ పాస్టర్స్ ఫాదర్స్ ఫెలోషిప్స్ ఇతర సభ్యులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు.



మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీదేవికి ఆశీర్వాదం ఇస్తున్న సీఎస్ఐ రోమన్ క్యాథలిక్ తదితరులు

# కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోవడం ఖాయం

- కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష
- మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి

బంజారాహిల్స్, నవంబర్ 15 : యాభైఏండ్ల పాటు పార్టీ కోసం కష్టపడిన మాలాంటి నాయకులకే అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని జూబ్లీ హిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు మద్దతుగా జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను, వారి కుటుంబ సభ్యులను పక్కన పెట్టి తమ స్వార్థ రాజకీయాల కోసం టికెట్లు అమ్ముకున్న నీచమైన చరిత్ర ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నేతలదని విమర్శించారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మోసపోవడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని, మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ఖైరతాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్




ఇందిరానగర్‌లో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, కోలేటి దామోదర్ గుప్తా, కార్పొరేటర్లు, నాయకులు

చేసిన మోసంతో తన రాజకీయ జీవితం ముగిసిపోయిందనుకున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తనను పిలిచి పార్టీలో చేర్చుకున్నారని, గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పీజేఆర్ అభిమానులు ఉన్నారని... వారందరినీ కలిసి బీఆర్‌ఎస్‌కు మద్దతు కూడగట్టాలని తనను ఆదేశించారని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టిన బీఆర్‌ఎస్ పార్టీకే పట్టం కట్టాలని ప్రజలంతా నిర్ణయించుకున్నారని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలంతా గుర్తించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కొల్లేటి దామోదర్ గుప్తా, బీఆర్‌ఎస్ నేతలు బోజిరెడ్డి, కిరణ్, డి. సింహం, సునీల్, కార్తిక్, శంకర్, కిరణ్ యాదవ్, దీపాదేవి, మల్లేశ్ యాదవ్, జ్యోతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు